కోర్టు భవనాల పరిశీలన

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు కోర్టు భవనాలు శిధిలావస్థకు చేరాయి. ఇటీవల జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భారతి పరిశీలించి నివేదికను రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం అందించారు. కోర్టు భవనాలను శనివారం హైకోర్టు న్యాయమూర్తులు డాక్టర్ మన్మధరావు, ఎన్ జయసూర్య పరిశీలించారు. వీరివెంట జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి, పర్చూరు కోర్టు న్యాయమూర్తులు కుముదుని, నాగేశ్వరరావు నాయక్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రావి సత్యనారాయణ, పోలీసు అధికారులు, న్యాయవాదులు ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండలం చింతల చెంచు గిరిజన గూడెంలో శనివారం సాయంత్రం జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు పెద్దదోర్నాలలో వైకాపా పెద్ద దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఘనస్వాగతం పలికారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో పెద్ద దోర్నాలమండల మాజీ జెడ్పిటిసి సభ్యులు అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఘంటా గురువారెడ్డి, బొగ్గరపు రమేష్, చల్లా. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే ప్రజా సంక్షేమం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జగనన్న పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని చింతల చెంచుగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చెంచు గిరిజనులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గూడెంలోని పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య, ఇళ్ల సమస్య గురించి అడిగి తెలుసుకొని అక్కడికక్కడే అధికారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతు భరోసా, విద్యాదీవెన తదితర సంక్షేమ పథకాలు వలంటీర్లు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలన్నారు. అనంతరం గడపగడపకు తిరిగి ప్రభుత్వం అందజేసే పథకాల గురించి వివరించారు. చింతల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అడవిపై నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం మంత్రి విద్యార్థులకు అవసరమైన యూనిఫాంకు తన సొంత నిధులు 50 వేల రూపాయలను బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సాయికుమార్, ఆర్ డబ్ల్యుఎస్ డీఈ రామకృష్ణారావు, పంచాయితీరాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఐటీడీఏ ఏపీఓ మురళి, చింతల సర్పంచి భూమని వెంకటేశం, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి, గంటా గురువారెడ్డి, వైసీపీ నాయకులు అల్లు ఆంజనేయరెడ్డి, ఆర్‌డబ్ల్యు ఎస్ ఏఈ భ్రమరాంబికదేవి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించడానికి ప్రకృతితో మమేకం కావాలి

కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉద్యోగ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి ప్రకృతితో మమేకం కావాలని జిల్లా కలెక్టరు ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా స్థాయి అధికారులకు, కలెక్టరేట్లోని సిబ్బందికి భైరవకోనలో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సతీమణి, బాపట్ల జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పాల్గొన్నారు. జాయింట్ కలెక్టరు ఎం.అభిషిక్త్ కిషోర్, మార్కాపురం సబ్ కలెక్టరు సేతు మాధవన్ కూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. తొలుత వీరికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మాధవి, భైరవ కోన ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమణారెడ్డి, ఆలయ ఈ.ఓ. నారాయణరెడ్డి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. వీరితో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం వీరు జలపాతాలను వీక్షించి ఉత్సాహంగా గడిపారు. కార్తీక మాసంలో ఉద్యోగులకు ఆటవిడుపు కోసం ఇలాంటి వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని కలెక్టరు అన్నారు. కుటుంబ సభ్యులతో హాజరైన అధికారులతో మమేకమై ప్రకృతి అందాలను కలెక్టరు, జాయింట్ కలెక్టరు, ఇతర అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఐ.సి.డి.ఎస్. పి.డి. ధనలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టరు బేబీరాణి, ఎన్.ఐ.సి. అధికారి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

- ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : వ్యవసాయ విద్యుత్ మోటర్లుకు స్మార్ట్ మీటర్లును బిగించటాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో రౌంట్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, మేధావులు, విద్యావంతులు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బీఎల్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కోయి సౌమ్య

సౌమ్యను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర-అద్దంకి : మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కోయి సౌమ్య బిఎల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను తిరుపతి పద్మావతి యూనివర్శిటీ గోల్డ్‌మెడల్ బహుకరించింది. గోల్డ్‌మెడల్ సాధించిన సౌమ్యను రోటరీ క్లబ్ వారు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ, సభ్యులు నర్రా శ్రీలక్ష్మి, రఫీ, మలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజం అందరి బాధ్యత

విశాలాంధ్ర-సింగరాయకొండ : బాల్య వివాహ నిరోధక అధికారుల శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహిళాభి వృద్ధి శిశు సంక్షేమ శాఖ,సమగ్ర బాలల పరిరక్షణ పథకం ఆధ్వర్యంలో సింగరాయకొండ మండలం, స్థానిక షాదీఖాన కల్యాణ మండపంలో బాల్య వివాహాల నిషేధంపై జరుగుమల్లి సింగరాయకొండ మండలాలకు చెందిన గ్రామ స్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ విజయ్ కుమారి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత సమాజము మనందరి బాధ్యతని, క్షేత్ర స్థాయిలోని సిబ్బంది తమకు కేటాయించిన కుటుంబాలలోని పరిస్థితులను నిశితంగా పరిశీలించి ముందుగానే బాల్యవివాహాలను పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకువాలని చెప్పారు. శిక్షణ అనంతరం బాల్యవివాహ నిరోధక అధికారుల శిక్షణా కరదీపికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధిగా పాల్గొన్న న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, రిజ్వానా, నాగలక్ష్మి, విజయలక్ష్మిలతో పాటుగా గ్రామస్థాయి కమిటీలు సభ్యులైన పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

జిల్లా రాజకీయాలపై చర్చించిన దామచర్ల



జిల్లా రాజకీయాలు వివరిస్తున్న దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : మంగళగిరిలోని కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా ఇన్‌చార్జ్‌ల, శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు చంద్రబాబు నాయుడును ప్రత్యేకంగా కలిసి జిల్లా రాజకీయాలు, జరుగుతున్న పరిణామాలు వివరించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కొండపి నియోజకవర్గం సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర-సింగరాయకొండ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కొండపి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాలు 2022 కొండపి నియోజకవర్గ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రెండు రోజులు జరిగే క్రీడా సంబరాలను వరికూటి ప్రారంభించారు. పాఠశాల స్థాయినుంచి విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, ఆసక్తిని కలిగించాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధి పోటీలను ఎంతో ప్రోత్సహిస్తున్నాయి, దేశ విదేశాలలో క్రీడాకారులు ఎదుగుతున్న తీరు తెలుసుకోవాలన్నారు. క్రికెట్‌కి దీటుగా కబడి ప్రజలలో ఎంతో క్రీడాశక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ముందుగా ఆయన క్రీడాకారులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో కబాడి, వాలీ బాల్, క్రికెట్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న క్రీడా కారులను అభినందించారు.

దళితుల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దళితుల సంక్షేమానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురంలో జరిగిన జగనన్న దళిత సేన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేలా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు, ఎస్సీ సెల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు చిరుగురు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని దళితులందరూ ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేన నాయకులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూదాల తామస్ నాయకులు కరుణయ్య మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు నియోజకవర్గం స్థాయి దళిత నాయకులు పాల్గొన్నారు. అనంతరం దళిత సేన నాయకులను శాలువా కప్పి పూలమాలతో ఎమ్మెల్యే సన్మానించారు.

సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి వైయస్సార్ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విజ్ఞత కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ పథకాల అమల్లో పూర్తిస్థాయిలో అవినీతి జరిగేదని, వైసిపి ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేదలకు అందుతున్నాయి అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు సంఘ సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, మోహన్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్రహం లింకన్, వైసిపి నాయకులు ఎస్వీఎస్ గోవర్ధన్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, సర్పంచ్ నాగేందర్‌రెడ్డి, ఏడుకొండలు పాల్గొన్నారు.

అందరికీ ఇల్లు ఆవాస్ యోజన పథకం లక్ష్యం

ఇంజనీర్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటిని అందించి ఇవ్వడమే రాష్ట్ర

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి సౌకర్యం కల్పించడమే ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లక్ష్యమని ఒంగోలు డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మంద సాంసన్ అధ్యక్షతన శనివారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వైయస్సార్ గ్రామీణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేగా ఏర్పాటైన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బొద్దికూ రపాడు, వెలుగు వారిపాలెం గ్రామాలలో 103 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జగనన్న ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డివిజన్ హౌసింగ్ డీఈ నిరీక్షణరావు, హౌసింగ్ ఏఈ మనోహర్, ఎంపీడీవో కె యుగకీర్తి, గ్రామ ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగం, వెలుగు వారి పాలెం సర్పంచ్, ఏపిఎం నరేష్ పాల్గొన్నారు.

బిల్డర్స్‌కు అన్ని విధాల సహకరిస్తాం

- ఎస్‌బీఐ రీజియన్ మేనేజర్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - ఒంగోలు : బిల్డర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించటానికి భారతీయ స్టేట్ బ్యాంక్ ఎప్పుడు ముందుంటుందని బ్యాంకు ఒంగోలు రీజినల్ మేనేజర్ ఎస్.సుబ్రహ్మణ్యం అన్నారు. బిల్డర్స్‌డేని పురస్కరించుకొని శనివారం ఒంగోలులోని రీజినల్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన హ్యాపీ బిల్డర్స్ డే కార్యక్రమాన్ని అర్.ఏ.సీ.పీ.సీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పీ.టీ.వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రీజినల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా గృహ రుణాలను చాలా సులభరీతిన అందజేస్తున్నామని తెలిపారు. బిల్డర్స్ ఎటువంటి గృహ రుణ దరఖాస్తులను అందజేసిన వాటిని వేగవంతంగా పరిష్కరించి రుణాలు అందజేస్తామని తెలిపారు. ఒంగోలు రీజనల్ కార్యాలయం పరిధిలో ఎక్కువ సంఖ్యలో గృహ రుణాలు మంజూరు చేసిన దృష్ట్యా ఒంగోలు రీజినల్ పరిధిలో ప్రత్యేకంగా గృహ రుణాల మంజూరుకు అర్.ఏ.సీ.పీ.సీ కేంద్రాన్ని మంజూరు చేశారని చెప్పారు. పలువురు బిల్డర్స్ తమకు బిల్డర్స్ ఫైనాన్స్ మంజూరు చేయించాలని కోరగా ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని రీజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. బిల్డర్స్ డేని పురస్కరించుకొని బ్యాంకు ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొన్న బిల్డర్స్ ని సన్మానించారు. వారికి జ్ఞాపకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బి. రవి కుమార్ చీఫ్ మేనేజర్ అర్.ఏ.సీ.పీ.సీ, వి.మాలకొండయ్య చీఫ్ మేనేజర్ అర్.ఏ.సీ.పీ.సీ, శ్రీచంద్ర, వి.శ్రీనివాసరావు, ఎం.పీ.ఎస్.టీ, అర్.బీ.ఓ, పి.బి.చంద్రశేఖర్, ఎం.పీ.ఎస్.టీ, కె.జానకి రామయ్య, చీఫ్ మేనేజర్లు ఎన్.ఝాన్సీ, పి వి ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్లు సునీల్, సురేష్, లోకల్ బ్రాంచ్ మేనేజర్లు, బిల్డర్లు కృష్ణారెడ్డి, రఘు రామయ్య, అశోక్, ఎం. వీ మురళీ కృష్ణ, వెంకటాద్రి రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు అందుచున్నాయని శాసనసభ్యులు అన్నా రాంబాబు అన్నారు. 64వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం నగర పంచాయతీలోని 17,18 వార్డులలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నల్లబండ మెయిన్ రోడ్డు, సెయింట్ పాల్స్ రోడ్డు, సాయి సిద్దార్ధ లైను, సారంగపాని వీధి, జిన్నా ఏరియా, పాములపల్లి రోడ్డు,ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి మూడేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించారు. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి మనందరం అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేలా ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య,వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ, కమిషనర్ వై రామకృష్ణయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎం పీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కొండపి వైసీపీ బాధ్యులు వరికూటి

విశాలాంధ్ర-కొండపి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పై ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అనుచిత వాఖ్యలు తగవు అని కొండపి వైసిపి నియోజకవర్గ బాధ్యులు వరికూటి అశోక్ బాబు హితవు పలికారు. శనివారం మాజీ జడ్పీటీసీ సభ్యులు ఆరికట్ల వెంకటేశ్వర్లు కోష్టం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ కర్నూలు పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మతిస్థిమితం కోల్పోయి ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపి పార్టీని ప్రజలు ఆదరించరనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని, లేకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి వైసీపీ మండల అధ్యక్షుడు గోగినేని వెంకటేశ్వర్లు, కొండపి మండల నాయకులు గొట్టిపాటి మురళి, ఆరికట్ల కోటిలింగయ్య, రాజీవ్ చౌదరి, వైస్ ఏఎమ్ సి చింతపల్లి హరిబాబు, శింగరాయకొండ మండల వైస్ యంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, పుట్టా వెంకట్రావు పాల్గొన్నారు.

శివుని విగ్రహానికి భూమి పూజ

విశాలాంధ్ర-కనిగిరి : కనకగిరి స్వర్గధామం అభివృద్ధి పనులలో భాగంగా శనివారం శివుని విగ్రహామునకు భూమి పూజ కార్యక్రమాన్ని దాతలు నిర్వహించారు. ఈ విగ్రహామునకు ఆర్థికముగా సహకరించిన దాతలు ప్రవాస భారతీయులు శ్యుత్యాల రామిరెడ్డి, కల్పనా దంపతుల తరఫున వారి సోదరులు ముత్యాల శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గదామం అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి సిరుప గోవర్ధనరెడ్డి, తాళ్లూరు వెంకటేశ్వర్లు, సోమిశెట్టి శ్రీనివాసులు, బొగ్గరపు శ్రీనివాసులు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మారెళ్ళ ఉమాకాంత్ పాల్గొన్నారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ఆర్థిక సహాయంతో వైకుంఠ రథం కూడా వస్తుందని తెలిపారు.

సీఐడి స్పెషల్ పీపీగా కొల్లా నాగేశ్వరరావు

విశాలాంధ్ర-ఒంగోలు : సీఐడి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఒంగోలుకు చెందిన న్యాయవాది కొల్లా నాగేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొలిసారిగా ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాదికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించటం ఇదే తొలిసారి కావటం విశేషం. కొల్లా నాగేశ్వరరావు ఇంటర్ వరకు జిల్లా లోకి కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలో, డిగ్రీ విద్యను వెంకటగిరి విశ్వవిద్యాలయంలోను, బిఎల్ ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈయన 1994 నుండి న్యాయవాదిగా ఒంగోలులో ప్రాక్టీస్ చేస్తున్నారు. 1999లో ఒంగోలు బార్ అసోసియేసన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2010 మే నుండి 2017 మార్చి వరకు ఒంగోలు ఫ్యామిలీ, 8వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొంతకాలం జిల్లా కోర్టు ఇన్‌ఛార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గాకూడా పనిచేశారు. ఈయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

కరవాది వెంకటేశ్వర్లు సతీమణి మృతి

విశాలాంధ్ర-ఒంగోలు : దివంగత స్వతంత్ర సమరయోధుడు అడ్వకేట్ కారవాది వెంకటేశ్వర్లు భార్య కరవాది వరలక్ష్మి (92) మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో రాఘవరావు ఒంగోలులో ప్రముఖ అడ్వకేట్‌గా కొన సాగుతున్నారు. వరలక్ష్మి మృతి వార్త విన్న వెంటనే సిపిఐ సీనియర్ నాయకులు ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ ముదివర్తి రాఘవరావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు, నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి ,మరియు ఎస్డి సర్దార్, కృష్ణ పిచ్చయ్య, ఆమె మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిచ్చుపెట్టడమే చంద్రబాబు నైజం

- ప్రతిపక్ష నాయకుడంటే ప్రజలకు అండగా ఉండాలి
- కానీ ఆయన మాటల్లోనే అసమర్థత కనిపిస్తుంది
- గెలవలేమనే ధీమాతోనే బెదిరింపు చర్యలు
- జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : చంద్రబాబు నైజం చిచ్చుపెట్టడమే అని, పచ్చగా ఉంటే ఓర్వలేని తత్వం అని జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మ విమర్శించారు. శనివారం స్థానిక జడ్పీ కార్యాలయంలోని తన ఛాంబరులో మీడియాతో మాట్లాడుతూ కర్నూలు పర్యటనలో చంద్రబాబు మాటలు చూస్తుంటే ఇతను కూడా ప్రతిపక్ష నాయకుడేనా అన్న అనుమానం నేడు ప్రజల్లో కలుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకు డంటే అను నిత్యం ప్రజలకు అండగా ఉంటారని, అంతే తప్ప లేనివి కల్పించుకుని కుర్చీకోసం పాకులాడుతూ తప్పుడు ఆరోపణలు చేయరన్నారు. వైఎస్సార్సీపీ నాయకులను రౌడీలని సంబోధించ దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, చంద్రబాబు కంటే పెద్ద రౌడీ ఈ రాష్ట్రంలోనే లేరన్నారు. వంగ వీటి మోహనరంగాను, కర్నూలులో పత్తికొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణరెడ్డిని దారుణంగా హత్య చేయించింది ఎవరనేది రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ప్రజల యొక్క కష్టసుఖాలు తెలుసుకుంటూ తాను అధికారంలోకి వస్తే ఏంచేస్తారనేది ఎవరైనా చెబుతారని, కానీ చంద్రబాబు మాత్రం వైఎస్సార్సీపీ వాళ్లను బట్టలూడదీసి కొడతా అంటున్నారంటే అతను వీధి రౌడికి సరిపోతారే తప్ప రాష్ట్ర పాలకునిగా పనికి రారన్నారు. చంద్రబాబు చేష్టలకు తగ్గట్లే ఆయన కొడుకు లోకేష్ కూడా చిన్నా పెద్ద తేడా లేకుండా మాట్లాడుతున్నారని. కనుక ప్రజలు వీరిద్దరిని రాజకీయాలనుంచి శాశ్వితంగా సాగనంపేందుకు సిద్ధం కావాలన్నారు. ఇటువంటి వారు 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర అంటుంటే ఆశ్చర్యం కలుగుతుందని, చంద్రబాబు చరిత్ర మొత్తం రక్తసిక్తం అని విమర్శించారు. మాకు ఏ సంబంధం లేకపోయినా ఎక్కడో చనిపోయిన విద్యార్థిని మాకు ఆపాదించి తమ పార్టీలో చేరలేదని స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి మీద అక్రమ కేసులు పెట్టిన ఘనులు చంద్రబాబు అని విమర్శించారు. పాలన అంటే ఏంటో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చూసి నేర్చుకోవాలని అన్నారు. చంద్రబాబును ఆదర్శంగా తీసుకుంటే రాజకీయ చిరునామా కూడా ఉండదంటూ జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు.

మద్దిశెట్టి రవీంద్ర పర్యటన

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర శనివారం మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పర్యటించారు. తూర్పు గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ కాపు నాయకులు తూము రవికుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తూము రవికుమార్ బ్రదర్స్ మద్దిశెట్టి రవీంద్ర ,ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డిలకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, తూర్పు గంగవరం గ్రామ ఉపసర్పంచ్ వై కాశిరెడ్డి, తూము హనుమంతరావు, తూము శ్రీనివాసరావు, వైసిపి నాయకులు వై శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్‌ఓ భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డి, గురుబ్రహ్మం, కార్తీకు, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రాంతాల మధ్య విధ్వేషాలు రెచ్చగొడుతున్న చంద్రబాబు

విశాలాంధ్ర-అద్దంకి : అధికారం కోల్పోయి మతిభ్రమించిన చంద్రబాబునాయుడు వీధిరౌడీ మాదిరిగా మాట్లాడుతున్నాడని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శనివారం ఆయన అద్దంకిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు పర్యటనలో ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రాంతాల మధ్య విధ్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం చంద్రబాబుకు తగదన్నారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అన్నారు. కర్నూలు న్యాయ రాజధానిపై చంద్రబాబు వైఖరిని తెలియజేయాలన్నారు. జగన్ సంక్షేమ పాలనను చంద్రబాబు జీర్ణించుకులేకపోతున్నాడన్నారు. అధికార వికేంద్రీ కరణలో భాగంగానే కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వికేంద్రీకరణతోనే అన్ని ప్రాతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కోద్దీ చంద్రబాబు మతిభ్రమించి మాట్లాతున్నాడన్నారు. ఇవే నాకు చివరి ఎన్నికలు అంటున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు శాశ్వత సమాధి కడతారన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలి

కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర-మార్టూరు : గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం మార్టూరు మండలం దేగరమూడి గ్రామాల్లో గృహ నిర్మాణ లే ఔట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేగరమూడి గ్రామంలో లే ఔట్‌లో మంజూరు చేసిన 26 గృహా నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. డ్వాక్రా సంఘాల్లో లేని లబ్ధిదారులను సంఘాల్లో చేర్పించాలన్నారు. అర్హులైన వారందరికీ బ్యాంక్ రుణాలను ఇప్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. లే ఔట్‌లో మూడురోజుల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్ధిదారులకు అందించే వసరుల గురించి అడిగి తెలుసు కున్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వ సహకారం బాగా ఉందని చెప్పారు. అనంతరం దేగర మూడి గ్రామంలో పేరమ్మ అనే మహిళా కు పి.ఎం.ఇ.ఏ. వై. గ్రామీణ పథకం క్రింద మంజూరు చేసిన గృహ నిర్మాణానికి కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ లబ్ధిదారురాలు పేరమ్మ ప్రభుత్వం గృహ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డిఇ మురళీ, ఎంపీడీఓ నితిన్, తహసీల్దార్ వెంకట రామిరెడ్డి, కార్యదర్శి లక్ష్మీ పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

విశాలాంధ్ర-బల్లికురవ : బాలల హక్కుల దినోత్సవం వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి గ్రామ ప్రధాన కూడళ్లలో ర్యాలీలు నిర్వహిస్తూ మానవహారాలు ఏర్పాటు చేశారు. బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానిక నాలుగు రోడ్ల కోడలు మానవహారం ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు పనికి, విద్యార్థులు బడికి, నేటి బాలలే రేపటి పౌరులు, పనికి వద్దు బడికి పోదాం అనే నినాదాలతో విద్యార్థుల ర్యాలీ కొనసాగింది.వీరి వెంట ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

విశాలాంధ్ర-అద్దంకి : స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి, గ్రంథ పాలకులు చుండూరి సుగుణరావులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సచివాలయ మహిళా పోలీసులు రాధిక, కల్పనలు దిశా చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి పట్టణానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దామావారిపాలెంకు చెందిన దామా సురేంద్ర స్థానిక కలవకూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్‌ను శనివారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రవికుమార్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

సచివాలయ భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో పంచాయతీ సచివాలయ భవన నిర్మాణానికి ఎంపీడీవో కృష్ణకుమారి భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ భవన నిర్మాణం 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నారని, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పృథ్వి రాజ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

టాయిలెట్ దినోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంతరావునాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని కార్యదర్శులు, సిబ్బంది నిర్వహించారు. కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ ఆవరణ వరకు ర్యాలీగా వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నినాదాలు చేశారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జనను నివారించేందుకు అంతర్జాతీయంగా టాయిలెట్ డే నిర్వహి స్తున్నారని, ప్రజలకు విస్తృత స్థాయిలో అవ గాహన కల్పించి, ప్రతి ఒక్కరూ టాయిలెట్స్‌ను వినియోగించేలా చూడటమే ప్రధాన ఉద్దేశంగా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంట్ దావూద్, ఈఓఆర్‌డీ డేవిడ్, కార్యదర్శుల సంఘం అధ్యక్షులు యం.శ్రీనివాసులు పాల్గొన్నారు..

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

విశాలాంధ్ర-బల్లికురవ : సుదీర్ఘకాలంగా మండల కేంద్రమైన బల్లికురవ కూడలిలో ఆక్రమణల కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న వాహనదారులకు, ప్రజలకు కొంతమేర ఊరట కలగనుంది. ఇటీవల అద్దంకి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మండల కేంద్రమైన బల్లికురవలో రోడ్ల ఆక్రమణలపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆక్రమణలు తొలగింపుపై నిర్దిష్టమైన ఆదేశాలు రావడంతో శనివారం తహశీల్దార్ సీతారత్నం, డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్, ఆర్.ఐ రాఘవ, జిల్లా సర్వేయర్ పరిశుద్ధరావు, స్థానిక సర్వేయర్లు చంద్ర, రాజు, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, వీఆర్వో గురవయ్య, రోడ్లు భవనాల శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని గుర్తించి మార్కింగ్ చేశారు. కొమ్మాలపాడు, మార్టూరు రహదారి, బల్లికురవ అద్దంకి రహదారిలో మార్కింగ్ ప్రక్రియ పూర్తి అయింది. బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో మార్కింగ్ చేయాల్సి ఉంది. మార్కింగ్ పూర్తయిన వెంటనే దుకాణదారులు నిర్దిష్ట సమయంలో ఆక్రమణలను తొలగించాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు గుర్తు చేశారు.

రోడ్డు కొలతలు తీసుకుంటున్న అధికారులు

'ఎయిమ్స్'లో విజయవంతంగా తుంటి మార్పిడి శస్త్రచికిత్స

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక అంజయ్య రోడ్డులోని ఎయిమ్స్ హాస్పిటల్‌లో తుంటి మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పిటల్ ఛైర్మన్, క్రిటికల్ కేర్ అనస్తీషియా వైద్యనిపుణులు డాక్టర్ రామలింగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక హాస్పిటల్ ఆవరణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ త్రోవగుంటకు చెందిన డి.అంజయ్య గతంలో పొగాకు గోడౌన్‌లో పొగాకు చెక్కులు లోడింగ్,అన్‌లోడింగ్ చేసేవారన్నారు. ఈ క్రమంలో ట్రాలీలో చెక్కులు తీసుకుపోతుండగా తొడభాగంలో నొప్పి రావటం ప్రారంభించిందన్నారు. సాధారణ నొప్పిగా భావించిన అంజయ్య కేవలం నొప్పి మాత్రలు మింగే వారన్నారు. దీంతో క్రమణా నొప్పి ఎక్కువగా ఉండటంలో చివరకు హాస్పిటల్‌లో సంప్రదించారన్నారు.అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం అంజయ్యకు తొడ భాగం పక్కన ఉండే తుంటి మార్పిడి ఆపరేషన్ చేయాలని నిర్ధారించామన్నారు. హాస్పిటల్ వైద్యులు ఎముకలు, కండరాలు, కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జి.రవికుమార్, డాక్టర్ రామలింగేశ్వరరావు, హాస్పిటల్ వైద్యబృందం కలిసి విజయ వంతంగా తుంటి మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించనట్లు తెలిపారు. ప్రస్తుతం అంజయ్య ఎటువంటి నొప్పిలేకుండా, కాలు వంకర లేకుండా చక్కగా నడవ గలుగుతున్నారన్నారు. అంజయ్యకు తుంట మార్పిడి ఆపరేషన్ ఎటువంటి ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ పథకం కింద నిర్వహించినట్లు తెలిపారు. అంజయ్య కుమారుడు యశ్వంత్ విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యబృందానికి, ఆరోగ్య మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తుంటి మార్పిడి ఆపరేషన్ చేస్తున్న వైద్యబృందం

మంత్రి ఆదిమూలపు సురేష్‌ను పరామర్శించిన ఏపీఎం పోలయ్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వెలుగు ఏపీఎం దర్శనం పోలయ్య కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మోకాలు ఆపరేషన్ విజయవంతంగా జరిగి హైదరాబాదులో విశ్రాంతి తీసుకొని శనివారం మార్కాపురం విచ్చేసినమంత్రి సురేష్‌ను ఏపీఎం దర్శనం పోలయ్య, అలాగే బద్వీడు వైసిపి నాయకుడు కంచర్ల సుబ్బయ్య, ఆయన నివాసంలో కలుసుకొని, శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండల వైకాపా నాయకుడు స్వర్గీయ కాసా రఘునాథరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసినసీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల80 వేలరూపాయల ఆర్థిక సహాయం చెక్కును శనివారం మంత్రి నివాసంలో మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో కాసా రఘునాథరెడ్డి కుమార్తె కాసా స్వాతికి మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కాసా రఘునాథరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినది విధితమే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దదోర్నాల మండలకన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, పెద్దదోర్నాల మండల మాజీజడ్పిటిసి సభ్యుడు అమ్మిరెడ్డి రామిరెడ్డి, గంటా గురువారెడ్డి, ఉపాధ్యాయుడు కాసా వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథ పాలకుడు ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీమతి మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు సందర్భంగా ఆమె చిత్రపటానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పశువైద్యాధికారిని ఎం నందన, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జివి సుబ్బారావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం నందన, జివి సుబ్బారావు, ఎస్ వెంకటేశ్వర్లు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

మాగుంట రాఘవరెడ్డిని కలసిన ఎమ్మెల్సీ తూమాటి

విశాలాంధ్ర-ఒంగోలు : మాలకొండ పుణ్యక్షేత్రంలో కార్తీకమాస పూజలలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు, కోడలు మాగుంట రాఘవరెడ్డి, చందనలు శనివారం పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు రాఘవరెడ్డి దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభ కలిగిన విద్యార్థులకు పట్టం కట్టేందుకు విద్యాజ్యోతి స్కీమ్

విశాలాంధ్ర-చీరాల : ప్రతిభ కలిగిన విద్యార్థులకు పట్టం కట్టేందుకు కెనరా బ్యాంకు విద్య జ్యోతి స్కీమ్ తెచ్చిందని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీఆర్పి గాయత్రి అన్నారు. కెనరాబ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఆంధ్ర రత్న ఉన్నత పాఠశాలలో తమ విద్యలో ప్రతిభ కనబరిచిన ఎస్సీ,ఎస్టీ విద్యార్థునులకు కెనరా విద్యా జ్యోతి స్కీమ్ కింద నగదు బహుమతులను అందజేశారు. ప్రధానో పాధ్యాయులు బి.సాల్మన్ రాజు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో కెనరా బ్యాంకు చేస్తున్న కృషి అభినందనీయమని కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం కింద ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించడం హర్షించదగిన విషయమని అన్నారు. కెనరా బ్యాంక్ మేనేజర్ గాయత్రీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థినులను ప్రోత్సహించేందుకు కెనరా విద్యాజ్యోతి పథకం ద్వారా పాఠశాలల్లో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న ప్రతిభ కలిగిన ఎస్సి,ఎస్టీ కులాలకు చెందిన బాలబాలికలకు రూ 22,500 నుంచి రూ. 25,000లను చెక్‌ల రూపంలో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లు ఎస్ఆర్కె ప్రసాద్ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత ఇందిరాగాంధీ

విశాలాంధ్ర-చీరాల : దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పాలనలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల సంక్షేమపాలనే లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడిపించారని, దేశం గర్వించదగ్గ నేత ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గం ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు. ఇందిరాగాంధీ 106వ జయంతి సందర్భంగా చీరాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో స్థానిక ముక్కోణం పార్కు సెంటర్లో శనివారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 6వ రోజు దిశ చట్టం, మహిళా సాధికారత చర్చ కార్యక్రమం స్థానిక గౌతమి మహిళా కళాశాలలో శనివారం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిలుగా ఏఎంసీ చైర్మన్ సరితరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, హెచ్ఎం పాడు మండల ఎస్సై కృష్ణపావనిలు పాల్గొని ప్రసంగించారు. సరిత మాట్లాడుతూ ఆడది అబల కాదు సబల అని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి అని, ధైర్య సాహసాలు కలిగి ఉండాలని అన్నారు. పులి శాంతి మాట్లాడుతూ మహిళలందరూ ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క మహిళ కూడా అంతటి గొప్పవారు కావాలని అన్నారు. ఎస్సై కృష్ణపావని మాట్లాడుతూ మహిళలకు దిశ చట్టం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమం గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో మహిళలు ఘన నివాళులు అర్పించారు. అతిథులు అందరికీ గ్రంథపాలకులు అహ్మద్ షరీఫ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ సుమ, కెటిసి పాపారాయుడు పాల్గొన్నారు.

మల్లాలమ్మ జాతరకు ఆహ్వానం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కరెంట్ ఆఫీస్ బీసీ కాలనీ సమీపంలో నూతనంగా మల్లాలమ్మ గుడిని నిర్మించారు. ఈ సందర్భంగా ఈ నెల 22వ తేదీన జరుగు మల్లాలమ్మ జాతర మహోత్సవమునకు మాజీ జెడ్పిటిసి, టిడిపి నాయకులు బొల్లా మాల్యాద్రి చౌదరిని శనివారం మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

రక్త దానంపై చైతన్యం కలిగించాలి

విశాలాంధ్ర-అర్ధవీడు : రక్తదానం పట్ల విద్యార్థులు చైతన్యం కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివలక్ష్మి అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల లోని విద్యార్థులకు రక్త నమూన పరీక్షలు శనివారం నిర్వహించారు. వారికి గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించారు. ప్రోగ్రాం ఆఫీసర్ పి.జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలోని వారికి అవసరమైన రక్తం సేకరించడానికి ఇలాంటి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేసే గుణం కలిగి ఉండాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లిగ్రామానికి చెందిన బత్తుల తిమ్మయ్య, చిన్నక్కలకు ఒకరు మగ సంతానం. ఆలన, పాలనా చూసుకోవలసిన కుమారుడు పట్టించుకోకపోవడంతో కంటిచూపు మందగించిన తిమ్మయ్య చిన్నక్కకు వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవిస్తూ ఏ పని చేసుకోలేక వారి బ్రతుకు జీవనం బతుకు జట్కాబండిగా మారడంతో ఎవరు సహాయం చేసే వారులేక సతమతమవుతున్న తరుణంలో శనివారం గోపిశెట్టి శ్రీనివాసులు ధర్మపత్ని సుభద్రల జ్ఞాపకార్థం మార్కాపురం పట్టణ విలేకరి అయిన గోపిశెట్టి గోపీనాథ్ ధర్మపత్ని శశికళ తిమ్మయ్య చిన్నక్కల కుటుంబానికి దాదాపు రెండు నెలలకు సరిపడు బియ్యము, సరుకులు, కూరగాయలు అందజేయడం జరిగింది. సహాయ సహకారాలు అందించిన గోపిశెట్టి గోపీనాథ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించినచో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య తెలియజేసినారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నచో 9603580633 నెంబర్‌ని సంప్రదించాలని కోరారు. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో గోపిశెట్టి గోపీనాథ్ విలేఖరి హోంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

దళిత వాడలను అభివృద్ధి చేయాలి

కేవీపీఎస్ డిమాండ్

విశాలాంధ్ర-టంగుటూరు : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) టంగుటూరు మండల మహాసభ టంగుటూరులోని ప్రజా సంఘాల కార్యాలయంలో వి.మోజస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకి ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవిపీఎస్ జిల్లా కార్యదర్శి బీ.రఘురామ్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో దళిత వాడలు అభివృద్ధి చెందక పోవటం పాలకుల విధానాలే కారణమని ఆరోపణ చేశారు. నేటికి కులవివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగటం దుర్మార్గ మన్నారు. పభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రవేటు పరం చేస్తే రిజర్వేషనలను ఎత్తేసే ప్రమాదం వుంది అని తెలిపారు. దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, సభ ప్లాన్ నిధులను అక్కడే ఖర్చు చెయాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో కెవిపీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. అద్యక్షులుగా కె.శ్రీనివాసులు, కార్యదర్శిగా వి మోజస్, సహ కార్యదర్శిగా కె.శ్రీను, ఉపాధ్యక్షులుగా కె.ప్రభుదాస్, సభ్యులుగా కె.రమేశ్, కె.ప్రవీణ్, నిరీక్షణ, కె.కోటీ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గిద్దలూరు : భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదిన వేడుకల సందర్భంగా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు గిద్దలూరు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పేషెంట్లకు బ్రెడ్ పండ్లు పంపిణీ, ఆస్పత్రిలో జన్మించిన నవజాత శిశువులకు బేబీ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అనంతరామయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రభుత్వ ఆసుపత్రి నందు సత్యసాయి సేవా సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందరరేగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించిన మానవసేవయే మాధవసేవ అన్న బోధనను అనుసరించి గిద్దలూరు సత్యసాయి సేవా సమితి బృందం ప్రభుత్వాసుపత్రిలోని పేద పేషెంట్లకు సహాయం చేయడం ఎంతో ఆనంద దాయకమని చెప్పారు. మరియు భవిష్యత్తులో వీరు ప్రభుత్వాసుపత్రాన్ని పేషెంట్లకు ఇంకా వీలైనంత సేవా కార్యక్రమాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందరరేగా సభ్యులందరికీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సత్యసాయి సేవా సమితి సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు జయమ్మ, శబ్బం, సుధాకర్, రాజశేఖర్, ఆదాం, రమణారెడ్డి, ప్రవీణ్, అబ్దుల్, ఆయేషా, భాస్కర్, వైష?వి మరియు నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్రికారంగంలో తీవ్రమైన పోటీ

చీరాల డిఎస్పీ చిరువోలు శ్రీకాంత్

విశాలాంధ్ర-చీరాల : పత్రికారంగంలో రంగంలో తీవ్రమైన పోటీ ఉంటుందని అటువంటి రంగంలో తన మంచితనంతో రాణిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా రీజినల్ ఇన్చార్జిగా కమలాకర్ రాణించడం అభినందనీయమని చీరాల డిఎస్పీ చిరువోలు శ్రీకాంత్ అన్నారు. శనివారం నేటి దినపత్రిక సూర్య చీరాల ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించి నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చీరాల వాడరేవులో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన డిఎస్పీ శ్రీకాంత్, ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం,కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజ్, పాస్టర్ జాన్ వెస్లీలు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య చీరాల ప్రాంతీయ కార్యాలయం నాలుగు వసంతాలు పూర్తి చేసి ఐదవ వసంతంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా, ప్రజాస్వామ్యానికి నాలుగో పిల్లర్ గా మీడియా రంగం ఉంటుందని అన్నారు. కాటి కమలాకర్ చాలా విలక్షణమైన ఉన్నత వ్యక్తిత్వం కలవాడని ప్రజా సమస్యలపై కలంతో పోరాటం చేస్తాడని అన్నారు. పత్రికా రంగంలో పోటీ ఉన్నప్పటికీ స్నేహపూర్వక వాతావరణంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం మమ్మల్ని అతిధులుగా పిలవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు కృష్ణారెడ్డి, చిన్న, దుర్గాప్రసాద్, పాల్, అశోక్, గోపాలకృష్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టం : ఆర్డీఓ సరోజిని

విశాలాంధ్ర-జెపంగులూరు : లాండ్ అక్విజేషన్ క్రింద రైతులను ఎక్కడ ఇబ్బందులకు గురిచేయమని, సబ్ రిజిస్ట్రేషన్ ధరకు రెండు రెట్లు అధిక ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆర్డీఓ పి.సరోజిని తెలిపారు. మండలం పరిధిలోని ముప్పవరం గ్రామ సచివాలయంలో శనివారం రైతులతో లాండ్ అక్విజేషన్ అక్విజేషన్ అవార్డ్ కార్యక్రమం సరోజినీ అధ్వర్యంలో జరిగింది. రైతులతో ఆమె మాట్లాడుతూ గతంలో లాండ్ అక్విజేషన్ క్రింద 5 సెంట్లు అలవెన్స్ ఉండేదని, ఇప్పుడు 5 సెంటి మీటర్లు మాత్రమే ఆలవెన్స్ ఉందుంటు ఒదని తెలిపారు. విజయవాడ- బెంగుళూరు హైవే రోడ్డు మండలం పరిధిలో 1.8 కి. మీ , కశ్యపురం, జాగర్లముడివారిపాలెం, ముప్పవరం మీద ఎన్ హెచ్ 16 వద్ద కలుస్తుందన్నారు. గతంలో మూడు గ్రామాలకు సంబంధించి రైతులకు దండోరలు, గ్రామ సభల ద్వార తెలియ చేయటం జరిగిందన్నారు. హైవే కి సంబంధించి సర్వే పూర్తి చెయ్యటం జరిగిందని, 1.8 కి. మీ హైవే కు రైతుల భూములు 29.39 ఎకరాలు, ప్రభుత్వ భూమి 1.63 ఎకరాలు తీసుకోవటం జరిగిందన్నారు. 29.39 ఎకరాలకు సంబంధించి 51 మంది రైతులను విచారణకు పిలవటం జరిగింది. రైతుల వారి సమస్యలు ఆర్‌డిఓకు తెలిపారు. భూసేకరణ చట్టం ప్రకారం బేసిక్ వాల్యూ ప్రకారం భూ సేకరణ జరుగుతుంది. రాబోవు కాలంలో రైతులకు పాస్ పుస్తకాలు ఉండవని, భూ హక్కు పత్రాలు మాత్రమే ఉంటాయని తెలిపారు. రైతులకు నోటిఫికేషన్ ఇచ్చి విచారణ పూర్తి అయిన తరువాత రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. ఆలస్యం జరిగితే 12శాతం వడ్డీ కలిపి ఇవ్వటం జరుగుతుందన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

విశాలాంధ్ర-అద్దంకి : స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను శనివారం 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వరి, గ్రంధపాలకులు చుందూరి సుగుణరావులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సచివాలయ మహిళా పోలీసులు రాధిక, కల్పనలు దిశా చట్టంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశానికి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. కొండపి ఎమ్మెల్యే డిబివి, స్వామి, మాజీ ఎమ్మెల్యేలు దివి శవరాం, దామచర్ల జనార్దన్, బిఎన్.విజయ్‌కుమార్, కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, నారపుశెట్టి పాపారావు సమావేశానికి హాజరయ్యారు.

మన్నేపల్లిలో ఫ్యామిలీ డాక్టర్‌పై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్కే ఖాదర్ మస్తాన్ బి.ఆధ్వర్యంలో మన్నేపల్లి పంచాయతీ పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైద్యాధికారిణి డాక్టర్ ఎస్ కే ఖాదర్ మస్తాన్ బి గ్రామ సర్పంచ్ మంచాల వెంకటేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో పంచాయతీ పరిధిలోని దారంవారిపాలెం గ్రామంలో పర్యటించి సర్పంచ్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, తీసుకోవాల్సిన మందులను, జాగ్రత్త పడాల్సిన విధివిధానాలను వివరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఎం.విజయలక్ష్మి అనే మహిళ టిబి బ్రెయిన్ ట్యూమర్‌తో మంచం పట్టిన విషయాన్ని గుర్తించి పేషంటును కలసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతో పాటు వైయస్సార్ పెన్షన్ సౌకర్యానికి అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి కోటేశ్వరి, ఏపీహెచ్ఏ బాలసుబ్రమణ్యం, ఏఎన్ఎం మేరీ, ఆశ వాలంటీర్లు ప్రమీల, రమణమ్మ, 104 వాహనం డిఇఓ నిరంజన్, పైలెట్ రవి వర్మ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయం నందు శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా దిశా చట్టంపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు వి విజయ కుమారి ఆధ్వర్యంలో ముందుగా భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం దిశా చట్టంపై మహిళా పోలీసులు కె.వి భవాని, యు నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా అన్ని పనులను నిర్వహిస్తూ ముందుకు ఎదగాలని తెలిపారు. విద్య రంగంలో మంచి సదుద్దేని కలిగి ఉండి ఉన్నత విద్యావంతులుగా మారాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకారాదు..

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు నందు సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరచిన 100మంది విద్యార్థులకు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య పెన్నులు, పెన్సిల్స్,స్కేల్స్, వంటి రాత వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు యన్ అశ్వనీ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు రాత వస్తువులను అందించి చేయూత ఇవ్వడం చాలా సంతోషమని, ఈ సహకారాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని శ్రద్ధతో చదువుకొని మంచి ప్రగతిని సాధించాలని అన్నారు. దాత, అర్థశాస్త్ర అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని, విద్యార్థులందరూ చక్కగా చదువు కొవాలని, ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. సమస్యలను ఎదుర్కొన్నపుడే దృఢమైన వ్యక్తులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయురాలు జి.నిర్మల్ కుమారి, ఉపాధ్యాయులు ఎ.విశ్వరూపం, కె.నిర్మల్ కుమార్, ఎ.శ్రీకృష్ణ, కె.రహమత్, తెలుగు పండితులు యమ్ రమేష్ బాబు,హిందీ ఉపాధ్యాయురాలు టి.విజయ నిర్మల, యోగా టీచర్ బి. ఈశ్వర్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలలను పనిచేయించటం నేరం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎవరైనా ఆర్థిక అవసరాల కోసం బాలలను చదువుకోకుండా పనులు చేయించడం నేరమని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఉలగల్లు ప్రాథమిక పాఠశాలలో శనివారం బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ముండ్లమూరు మండల కమ్యూనిటీ మొబిలైజర్ గోపన బోయిన వెంకటరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలను నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం ద్వారా చదువుకోవాలని సూచించారు. వెంకటరావు మాట్లాడుతూ బాలలను అక్రమ రవాణా చేస్తే జైలుకు వెళ్లడం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం సునీత, డి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ హేమలత, ఏ శ్రీనివాసరావు, సిహెచ్ సునీత తదితరులు పాల్గొన్నారు.

కుందురు పెద్ద కొండారెడ్డిని పరామర్శించిన కుందురు జానారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : తనకు చిరకాల మిత్రులు, అత్యంత సన్నిహితులైన మాజీ ఎమ్మెల్యే కుందురు పెద్ద కొండారెడ్డిని శనివారం ఉదయం ఆయన నివాసంలో ఉమ్మడి రాష్ట్ర మాజీమంత్రి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందురు జానారెడ్డి మార్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కెపి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన్ను అడిగి తెలుసుకున్నారు. కెపి కొండారెడ్డి త్వరగా కోలుకోవాలని జానారెడ్డి ఆకాంక్షించారు. వీరిద్దరి మధ్య గత మూడున్నర దశాబ్దాలుగా మంచి సంబంధాలు వున్నాయి. నాడు రాష్ట్ర మంత్రిగా జానారెడ్డి వున్న సమయంలో నాటి ఎమ్మెల్యే కెపి కొండారెడ్డి విజ్ఞప్తి మేరకు మార్కాపురం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో జానారెడ్డికి మార్కాపురం నియోజకవర్గంతో అనుబంధం ఉంది. ఈ సందర్భంగా వారిద్దరు నాటి రాజకీయ స్నేహం, సాన్నిహిత్యం, అనుబంధం గురించి గుర్తుకు తెచ్చుకుని చర్చించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా కుందురు జానారెడ్డి పేరు నమోదు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా తన తండ్రిని పరామర్శించేందుకు నివాసానికి చేరుకున్న జానారెడ్డికి ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీమంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్కె ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాసులు, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ మొగుళ్లూరి మల్లికార్జునరావు, వైసీపీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, జవ్వాజి రంగారెడ్డి, బండి కృష్ణారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు (పప్పు), మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సేట్టి నాగేశ్వరరావు, దారివేముల హర్షిత బాబి, ముంగమురి శ్రీనివాసులు, ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ బి.డేవిడ్ స్టోన్, శ్రీ వెంకటేశ్వర ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ జి రత్నంశెట్టి, సెవెన్ హిల్స్ అధినేత తాటిపర్తి చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించాలి

- ఎంపీపీ లక్ష్మి

విశాలాంధ్ర-గిద్దలూరు : క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. స్థానిక బాలుర పరిషత్ పాఠశాల ఆవరణలో శనివారం జగనన్న క్రీడా సంబరాలు, సీఎం మనీ ప్రైస్ టోర్నమెంట్ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ఆటల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ కడప లక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ గఫూర్, ఎంఈఓ నరసింహులు, ఎంపీడీవో రంగనాయకులు, హై స్కూల్ హెడ్మాస్టర్ సిద్దేశ్వర శర్మ, వైస్ ఎంపీపీ నోవెల్, రత్తమ్మ, ఎంపీటీసీ ఓబుల్‌రావు, శ్రీనాథ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు జింకు లోపం

- వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-జెపంగులూరు : మండలంలోని కొండమంజులూరు గ్రామములో వరి పంటను పరిశీలించి జింక్ లోపము వలన పైరు ఎరుపు రంగులో ఆకులు వచ్చినవి వీటి నివారణకు జింక్ సల్ఫేట్ లీటరు నీటికి 2-3 గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు. నీరు అధికముగా నిలబడుట వలన మొక్కకు గాలిరాక నేలమొరిగిపోయింది. కావున ప్రతి రైతు సోదరులు ఉన్నచోట పైరుకు నీళ్లు పెట్టకుండా నేలగట్టవలెను, అదేవిధంగా పై పాటుగా 19.19.19 లేదా 14.35.14 నీటికి లీటర్ నీటికి 4 గ్రాముల చొప్పున పిచికారి చేయవలసిందిగా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు.

వన భోజన మహోత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీలో గల వెలుగొండ క్షేత్రంలో శనివారం కాకతీయ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పమిడి రమేష్ ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాజీ ఏఎంసి చైర్మన్ చెప్పిన రామలింగయ్య, కామేపల్లి శ్రీనివాసులు, నాయకు ఉన్న వెలగపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ సంపంగి భోజనం చేశారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

ఎస్ఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో నో యాక్సిడెంట్ డే

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో శనివారం అమరావతి కడప రాష్ట్ర రహదారిపై కొమరోలు ఎస్సై సుబ్బరాజు ఆధ్వర్యంలో నో ఆక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ సుబ్బరాజు వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడపవద్దని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వాహనదారులను హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వాహనదారులకు చెప్పారు. జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఈ చలానాలను తక్షణమే వాహనదారులు మీ స్థానిక మీసేవ కేంద్రాలలో చెల్లించాలని చెప్పారు.

ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలి

ముండ్లమూరు ఎస్సై మల్లికార్జునరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని ఎస్ఐ ఎస్ మల్లికార్జునరావు అన్నారు. దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలు వీధిన పడతాయని గుర్తుంచుకోవాలన్నారు. వారి ఇంట్లో పెద్ద దిక్కు కోల్పోతే వారి కుటుంబాల బాధలు వర్ణణాతీతం అన్నారు. ఎవరికి వారే వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు. శ్రీనివాసరావు పిసి మహేష్. మరియబాబు. పున్నారావు. కాసిం, కాశి రాజు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం దిశ చట్టం, మహిళా సాధికారతపై డిబేట్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు కె గురుస్వామి, చారమ్మ, కుసుమ కుమారి, గ్లోరీ, నారాయణరెడ్డి, బి గురువారెడ్డి, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి జన్మదినోత్సవం సందర్భంగా శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీహరి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. శనివారం ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు టి.అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి అనాథలకు స్వీట్లు పంచిపెట్టారు. జడ్పీ కాలనీలోని శివం శరణాలయం లోని నిస్సహాయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నగరంలో రోడ్ల పక్కన నివసించే అనాథలు యాచకులు 200 మందికి విందు భోజనంతో అన్నదానం చేయడమైనది. టి అరుణ మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానంతో పాటు శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో మొబైల్ వాహనం ద్వారా యాచకులకు అనాథలకు ప్రతిరోజు 200 మందికి అన్నం పెట్టి కడుపు నింపడం అనేది మానవత్వం కూడిన పని అని ఎందరో నిస్సహాయులకు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్న మీకు మనస్ఫూర్తిగా అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మహిళ నాయకురాలు అరుణరెడ్డి, గోపాల్ రాజు చౌదరి, ఆర్టీసీ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి శనివారం ప్రమాద రహిత దినం

విశాలాంధ్ర-కొరిశపాడు : ప్రతి శనివారం ప్రమాద రహిత దినంగా నిర్వహిస్తున్న మేదరమెట్ల ఎస్సై శివకుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేడియం స్టిక్కర్స్‌తో ప్రమాద సూచికలను రోడ్డుపై ఉంచి వాహన సోదరులకు ప్రమాద రహిత విధానాలు పద్ధతులుహెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదానికి దారితీస్తుందని ప్రతి వాహన సదకుడు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. మెదరమెట్ల స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భంగా మండల కేంద్రమైన ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అధికారులు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సుజాత అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి పి ఓబులేసు మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకొని ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, ఎస్ కే హజరత్ అలీ, నరసింహారావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఎన్ పాల్ గాంధీ, చక్రపాణి, భావనారాయణ, ప్రభావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పీడీసీసీ బ్యాంక్ ఉప్పుగుండూరు బ్యాంక్ మేనేజర్ సుభాషిని, సూపర్వైజర్ కే రమేష్, ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలలో కళా జాతర బుర్రకథ రూపంలో బ్యాంకు లోనే అవకాశాలు రైతు కుటుంబాలకు, విద్యార్థులకు, బ్యాంకు ద్వారా కల్పించే అవకాశాలను తెలియజేశారు. మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగాలి అంటే పొదుపు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. అలాగే అనేక అంశాలతో జోడించి ఈ బుర్రకథ రూపంలో వివరించారు అలాగే పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా బ్యాంక్ అకౌంట్ దరఖాస్తులను అందించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా జాతర టీం అధ్యక్షులు ఎం రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇవి రమణయ్య పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు

విశాలాంధ్ర-కొండపి : ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు జరుగుతుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి అన్నారు. శనివారం పెట్లూరు గ్రామంలో ప్రకృతి మండల వ్యవసాయ సిబ్బంది రైతులకు డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు చేసుకుని తద్వారా ఆదాయం కూడా పెంచుకోవాలని సూచించారు. దీనిలో భాగంగా పెట్లూరు గ్రామం ఫీల్డ్ విజిట్ చేశారు.కషాయాల తయారు చేసే విధానాన్ని రైతులకు చూపించారు.ఫోటో 19 ఎంఆర్కె 31 :